క్లుప్తంగా

గిద్దలూరులో ఐదుగురు నామినేషన్ల దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న కల్పన

గిద్దలూరు రూరల్: గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మొత్తం ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారు. ఆర్వో డి.నాగజ్యోతి సమక్షంలో ఎమ్మెల్యే అభ్యర్థులు తమ నామినేషన్లు అందజేశారు. వైఎస్సార్ సీపీ తరఫున కుందూరు నాగార్జునరెడ్డి, ఆయన సతీమణి కుందూరు కల్పన, టీడీపీ నుంచి ముత్తుముల అశోక్‌రెడ్డి, పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా జె.పవన్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థిగా ఎం.లక్ష్మీ రామనాయక్ ఉన్నారు.

22న అన్నా నామినేషన్ దాఖలు



ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం టౌన్: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తాను ఈ నెల 22న నామినేషన్ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. నామినేషన్ సందర్భంగా సత్యనారాయణస్వామి గుడి నుంచి ప్రారంభమై కోర్టుసెంటరు వరకు ర్యాలీ ఉంటుందని చెప్పారు. ర్యాలీకి మార్కాపురం నియోజకవర్గంలోని అన్నీ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, జగనన్న అభిమానులు, పార్టీ నాయకులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

అందరికీ ధన్యవాదాలు



డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: తన నామినేషన్ సందర్భంగా గురువారం ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా స్వచ్ఛందంగా వచ్చిన వేలాది మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు, ప్రజలందరికీ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఇదే రెట్టింపు ఉత్సాహంతో పని చేసి దర్శి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

25 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

పొదిలి రూరల్: పొదిలి నగర పంచాయతీలో 25 మంది వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను శుక్రవారం ఎంపీడీఓ గౌసియా బేగానికి అందించారు. రాజీనామా చేసిన వారిలో సచివాలయం-4లో ఎస్.వెంకటేశ్వరమ్మ, చెన్నకేశవులు, రహేనా, నరేష్, దుర్గాలక్ష్మి, వైధిక, ఖాసీంపీరా, బి.శివ, సుభానీ, మౌలాలీ, ఆస్మ, ఎం. ప్రసాద్, హసీనా, కవిత, రిజ్వానా, శ్రావణి, ఖాసీంషరీఫ్, మదార్‌బీ, రావిపతి బాజీ, షబానా, బాలకాశయ్య, పీటర్‌పాల్, వెంకట రవితేజరెడ్డి, సచివాలయం-6లో రాహుల్‌దేవ్ ఉన్నారు. ఇప్పటి వరకు మొత్తం 40 మంది వలంటీర్లు రాజీనామా చేశారు.

తర్లుపాడు: మండలంలోని మంగళకుంటకు చెందిన లక్ష్మీ నారాయణ, మరియమ్మ, కాశమ్మ, కవిత నలుగురు వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఎంపీడీఓ చంద్రశేఖర్‌ను కలిసి తమ రాజీనామా పత్రాలు అందించారు. జగనన్నను గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేసేందుకు తాము రాజీనామాలు చేసినట్లు ప్రకటించారు.

ట్రావెల్స్ బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

కురిచేడు: వేగంగా వస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు స్థానిక రైల్వేస్టేషన్‌కు వెళ్లే మూలమలుపులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని ఢీకొట్టింది. గాలి తిరుపతయ్య కుడికాలుకు బలమైన గాయమైంది. మండలంలోని పొట్లపాడుకు చెందిన గాలి తిరుపతయ్య, గాలి రాజు, గాలి వెంకట నారాయణలు బైకుపై పల్నాడు జిల్లా నడిగడ్డ వెళ్లి వివాహ ఆహ్వాన పత్రికలు పంపిణీ చేసి తిరుగు ప్రయాణమయ్యారు. బెంగళూరు నుంచి వినుకొండ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు స్థానిక రైల్వేస్టేషన్‌కు వెళ్లే మూలమలుపులో ఢీకొట్టడంతో తిరుపతయ్య కాలికి గాయమైంది.

రేపు మోడల్ స్కూల్ ప్రవేశానికి పరీక్ష

మార్కాపురం రూరల్: ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం 2024-25కు మిట్టమీదిపల్లి ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాల కోసం 21వ తేదీ ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నామని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నెట్ సెంటర్ల నుంచి హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాల్సిందిగా తెలిపారు.

కేపీ నామినేషన్‌కు భారీ జనసందోహం



నామినేషన్ వేసేందుకు వెళ్తున్న వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, పక్కన చెవిరెడ్డి



కేపీ నాగార్జునరెడ్డి నామినేషన్‌కు స్వచ్ఛందంగా తరలి వచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

బేస్తవారిపేట: నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేపీ నాగార్జునరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి గిద్దలూరుకు శుక్రవారం స్వచ్ఛందంగా భారీగా తరలి వచ్చారు. పట్టణంలోని రాచర్ల రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంపై ఊరేగింపుగా బయల్దేరారు. దారిపొడవునా వైఎస్సార్ సీపీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. ఎండను లెక్కచేయకుండా వైఎస్సార్ సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. దారిపొడవునా జై జగన్, జై కేపీ నాగార్జునరెడ్డి, జై చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అంటూ నినాదాలతో హోరెత్తించారు. దారిపొడవునా జానపద కళాకారులు, డీజే, నృత్యాలతో సంబరాలు అంబరాన్ని తాకాయి. దారిపొడవునా ఎర్రని ఎండలో దారికి ఇరువైపులా నిలుచుని తమ నాయకుని రాకకోసం ఎదురు చూశారు. మహిళలు అధిక సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి తరలి వచ్చారు.

గిద్దలూరు వైఎస్సార్ సెంటర్ వద్దకు ర్యాలీ వచ్చే సమయానికి మధ్యాహ్నం 1.90 గంటలు పట్టింది. 2 గంటలకు నామినేషన్ ముహూర్తం ఉండటంతో భారీగా వచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులను దాటుకుని వెళ్లే పరిస్థితి లేకుండపోయింది. ఊరేగింపుగా వెళ్లే ప్రత్యేక వాహనంపై నుంచి ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు కిందకు దిగారు. అక్కడి నుంచి నడుచుకుంటూ నామినేషన్ దాఖలుకు తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లారు.

బూత్‌ల వారీగా ప్రచారం చేయాలి



నాయకులతో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

పొదిలి రూరల్: వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇక నుంచి బూత్‌లు వారీగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం రాత్రి పొదిలిలో మండల స్థాయి నాయకులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ అనుబంధ సంఘాల కన్వీనర్లు, వలంటీర్లుతో వార్డుల వారీగా ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ నాయకులంతా సమన్వయంతో ఎన్నికల ప్రచారం చేయాలని చెప్పారు. ఒకరి బూత్‌లోకి మరోకరు వెళ్లకుండా ఎవరి బూత్‌లో వారే తమకు అప్పగించిన పని చేయాలన్నారు. ముఖ్యంగా ఈ 20 రోజులు అందరు కష్టపడి పని చేయాలన్నారు.

వైఎస్సార్ సీపీలోకి వలసల జోరు



టీడీపీ నాయకులను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ బూచేపల్లి



వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

కురిచేడు: మండలంలోని పడమరనాయుడుపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు టీడీపీ నాయకులు శుక్రవారం ఆ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో చేరారు. పడమర నాయుడుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పల్లె బక్కయ్య, పల్లె చిన్న సాగర్‌లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ షేక్ సైదా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవప్రసాద్ ఉన్నారు.

దొనకొండ: మండలంలోని పోలేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ నేత మురికిపూడి యోసోబు, మురికిపూడి చిన్న వెంకటయ్య, మురికిపూడి పెద్ద వెంకటయ్య, మురికిపూడి మణిభూషణ్, బెజవాడ గాబ్రియేల్, మురికిపూడి రాజు, మురికిపూడి మరియదాసు మరికొంత మంది వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. నేనున్నానంటూ శివన్న వారికి భరోసా ఇచ్చారు. సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, యద్దనపూడి నాగభూషణం, బెజవాడ దేవపాలన పాల్గొన్నారు.

అర్థవీడు (బేస్తవారిపేట): మండలంలోని నాగులవరానికి చెందిన బీసీ కాలనీలోని కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామంలోని 60 వడ్డెర కుటుంబాలకు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ దండుగ కోటేశ్వరరావు, వార్డ్ మెంబర్ వల్లెపు కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కేశవరెడ్డి, వల్లెపు రాజు, వల్లెపు శ్రీనివాసులు, గురవయ్య పాల్గొన్నారు.

కొమరోలు: మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన 80 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు సమక్షంలో నల్లగుంట్ల సర్పంచ్ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నుంచి 80 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరగా వారికి సారె వెంకటనాయుడు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ప్రసాద్, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని సానికవరం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో గుంటక వెంకటరమణారెడ్డి, గుంటక మల్లారెడ్డి, ఎంపీపీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాలేబోయిన శ్రీను, పానుగంటి సాయన్న, పానుగంటి శ్రీను, పానుగంటి నాగేశులు, పానుగంటి వంశీకృష్ణ, చల్లా మహానంది, ఉప్పలపాటి పెద్దదానియేలు, ఉప్పలపాటి దానియేలు ఉన్నారు. ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ డి.వెంకటరెడ్డి, స్థానిక నాయకులు గాలి రమణారెడ్డి, గాలి వెంకటేశ్వరరెడ్డి, గాలి పాపిరెడ్డి, గాలి కోటయ్య, పానుగంటి బాలవెంకటేశ్వర్లు, డీలర్ స్వామిలక్ష్మయ్య, పుల్లయ్య, శేఖర్, పెద్దగంగయ్య పాల్గొన్నారు.

కురిచేడు: మండలంలోని బయ్యవరం గ్రామానికి చెందిన పది టీడీపీ కుటుంబాల వారు ఆ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారు దర్శి వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కిలారి వెంకటేశ్వర్లు అలియాస్ ఏకాంబరం తెలిపారు. ఆయనతో పాటు చందవరపు రమణయ్య, మాలెపాటి తులశయ్య, మాలెపాటి నరేష్, బత్తిన రామారావు, నూనె ప్రసన్నకుమార్, తానంచింతల చంటి, మరి కొందరు పార్టీలో చేరారు. వారిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలు ఆహ్వానించారు.



వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న జెడ్పీటీసీ వెంకటనాయుడు



కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరిన నాగులవరం గ్రామస్తులు

తల్లిదండ్రుల దీవెనలు.. దేవుని ఆశీస్సులు..!

- మార్కాపురం నుంచి నామినేషన్‌కు బయల్దేరిన కేపీ నాగార్జునరెడ్డి



తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి దంపతులు

మార్కాపురం: వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శుక్రవారం నామినేషన్ వేసేందుకు మార్కాపురంలోని స్వగృహంలో ఉన్న తన తల్లిదండ్రులైన మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, సుబ్బమ్మ ఆశీస్సులు తీసుకొని తన అనుచరులు, పార్టీ నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షల నడుమ ర్యాలీగా గిద్దలూరు వెళ్లారు. ముందుగా ఆయన కంభం రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి, నెహ్రూ బజారులోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, వైస్ చైర్మన్ 1,2 షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ డైరెక్టర్లు పీఎల్‌పీ యాదవ్, కౌన్సిలర్ సలీం, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు టి.బాలసుబ్బారావు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు అందించారు. జై జగన్ నినాదాల మధ్య ఉత్సాహంతో గిద్దలూరు వెళ్లారు. మార్కాపురం నియోజకవర్గం నుంచి పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగార్జునరెడ్డి వెంట వెళ్లారు.

మార్కాపురం రూపురేఖలు మారుస్తా

- మీ 'అన్నా'ను, చెవిరెడ్డిని గెలిపించే బాధ్యత మీదే
- ఎమ్మెల్యే అన్నా రాంబాబు



ప్రచారంలో పాంప్లేట్ ఇస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: మార్కాపురం ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని, మళ్లీ వచ్చే వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జగనన్న సహకారంతో మార్కాపురాన్ని అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తాననీ, రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు చెప్పారు. ముఖ్యమంత్రి జగనన్న ఆశీస్సులతో పోటీచేస్తున్న తనను, ఒంగోలు పార్లమెంట్ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించే బాధ్యత మీదే అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్నా రాంబాబు శుక్రవారం పట్టణంలోని 10వ వార్డు, మీనా మజీదు, నాగులవరం రోడ్డు తదితర ప్రాంతాల్లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ఫ్యాన్‌గుర్తుకు ఓట్లేయాలని కోరారు. మే 13వ తేదీన ఎన్నికలు జరుగుతాయని, ప్రతి ఓటరూ తమ రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు వేసి జగనన్నను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఐదేళ్లలో ప్రజలు మెచ్చే పరిపాలన జరిగిందని, ఇతర రాష్ట్రాలవారు జగనన్న పథకాలను అమలుచేస్తున్నారని, ఇదే జనరంజక పాలనకు నిదర్శనమని చెప్పారు. ఐదేళ్లలో అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డు, పక్కా గృహాలు, రైతు భరోసా, విద్యార్థులు చదువుకునేందుకు అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి ఆసరా, చేయూత, సున్నా వడ్డీ తదితర పథకాలన్నీ కూడా ఏ ఒక్కరి రికమెండేషన్ లేకుండా కుల, మత, పార్టీ భేదాలు లేకుండా ఇచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు.

కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు సిరాజ్, బుశ్శెట్టి నాగేశ్వరరావు, నగేష్, చిన్న సెక్షావలి, నాసర్‌వలి, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు ముత్తారెడ్డి వెంకటరెడ్డి, గుంటక చెన్నారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పీఎల్‌పీ యాదవ్, డాక్టర్ మగ్బుల్‌బాషా, పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కంది ప్రమీలారెడ్డి, పోరుమామిళ్ల విజయలక్ష్మి, గుంటక వెంకటరెడ్డి, లయోలా చెంచిరెడ్డి, బొగ్గరపు శేషయ్య, నాలి రజనీ, దుర్గ, ఉత్తమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న అజెండా

- వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్



దువ్వలిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు

త్రిపురాంతకం: అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా ఐదేళ్లపాటు జగనన్న సుపరిపాలన అందించారని, అందుకే మనమంతా తిరిగి జననన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. త్రిపురాంతకం మండలం దువ్వలి, లేళ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాటిపర్తి చంద్రశేఖర్‌కు అడుగడుగునా మహిళలు హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో వచ్చిన యువకులు కేరింతలు కొడుతూ జై జగన్ అంటూ నినదించారు. చంద్రశేఖర్‌కు గడపగడపలో ప్రజలు పూలు చల్లి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకుందామన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేద, బడుగు, బలహీనవర్గాల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి పారదర్శకంగా అందించిందన్నారు. ఆయా పథకాలు నిరంతరం కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగనన్న మళ్లీ సీఎం కావాలని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించే ప్రభుత్వానికి తిరిగి అధికారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జనం నినదించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, నియోజకవర్గ యూత్ కన్వీనర్ ఆళ్ల కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు గురవారెడ్డి, మీరావలి, బాలు, శ్రీనివాసరెడ్డి, గాలెయ్య, కృష్ణారెడ్డి, వెంగళరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుబ్రహ్మణ్యం, కోట సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, బాలు, వెంకటరెడ్డి, భాస్కరరెడ్డి, కొండయ్య, ఏసేబు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే



పొదిలి విరాట్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న అనూషా

పొదిలి రూరల్: రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన హామీలను ప్రజలు ఎవ్వరూ నమ్మరని మార్కాపురం అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కోడలు అన్నా అనూషా అన్నారు. పొదిలి విశ్వనాథపురం లోని విరాట్‌నగర్, పిచ్చిరెడ్డినగర్, నిర్మలా కాన్వెంట్ తూర్పురోడ్డులో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారానికి వచ్చిన అనూషాకు స్థానికులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ మే 13న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లును అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణ కన్వీనర్ ఎస్‌కే నూర్జహాన్ బేగం, దొర్నాల వరలక్ష్మమ్మ, మెట్టు రమణమ్మ, గౌసియా బేగం, ఉడుముల రమణ ఉన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ఉజ్వల భవిష్యత్తు

- ఎన్నికల ప్రచారంలో తాటిపర్తి సతీమణి భాగ్యసీమా చౌదరి



మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న భాగ్యసీమా చౌదరి

పెద్దదోర్నాల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్యసీమాచౌదరి అన్నారు. పార్టీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి అధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏబీయం పాలెం, మసీదు వీధి, మెట్టబజార్, గోనుగుంట్ల బజార్, అమ్మవారి శాల బజార్ తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆమెతో పాటు తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాటిపర్తి సుధాకర్, వదిన, సింగరాయకొండ సర్పంచ్ తాడిపర్తి వనజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. పలువురు మహిళలు ఆమెకు దుశ్శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. శుక్రవారం మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించుకుని వస్తున్న ముస్లింలను కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తన భర్త తాటిపర్తి చంద్రశేఖర్‌ను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, జెడ్పీటీసీ దుమావత్ లతాబాయి, ఎంపీపీ గుమ్మా పద్మజ, మాజీ జెడ్పీటీసీ అమ్మిరెడ్డి రామిరెడ్డి, సర్పంచ్‌లు అరుణాబాయి, చిత్తూరి హారిక, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి దూదేకుల రసూల్, నాగేశ్వరరావు, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, చంద్రకాంత్‌నాయక్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

తర్లుపాడు: స్థానిక బస్టాండు సెంటరులో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వైకేపీ ఏపీఎం పిచ్చయ్య శుక్రవారం మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ బి. చంద్రశేఖర్, డీఆర్‌డీఏ ఏరియా కో ఆర్డినేటర్ సుధాకర్‌బాబు, ఎస్‌బీఐ మేనేజర్ డి.బాబు, అల్మా మినిస్ట్రీస్ విజయభాస్కర్‌రావు పాల్గొన్నారు. ఆర్థిక సహకారం అందించిన ఎస్‌బీఐ మేనేజర్‌కు, దాతలకు ఏపీఎం అభినందనలు తెలిపారు. నెహ్రూ యూత్ అధ్యక్షుడు పుల్లయ్య, వెలుగు సీసీలు సాయిలు, నాగభూషణం, ఆదాం, సమైఖ్య సభ్యులు రత్నమ్మ, వీఓఏలు, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

దొనకొండ: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని ఏఈ షేక్ నాగూర్‌వలి తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామాల్లోని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

అభివృద్ధి-సంక్షేమం జగన్‌కే సాధ్యం

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



డాక్టర్ బూచేపల్లి ప్రచారానికి హాజరైన బయ్యవరం ప్రజలు

కురిచేడు: అభివృద్ధి, సంక్షేమం అందించటం ముఖ్యమంత్రి ఒక్క వైఎస్ జగన్‌మోహనరెడ్డికే సాధ్యమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో భాగంగా ఆయన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి మండలంలోని బయ్యవరం, పెద్దవరం గ్రామాల్లో శుక్రవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారికి హారతులిచ్చి గజమాలతో స్వాగతం పలికారు. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి మాత్రమే అన్నారు. కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించిన ఘనత జగన్‌మోహనరెడ్డికే దక్కుతోందన్నారు. దర్శి నియోజకవర్గ ప్రజలకు 20 సంవత్సరాలుగా అనేక రకాలుగా సేవలు చేస్తూ వారికి అండగా బూచేపల్లి కుటుంబం నిలించిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దర్శి అసెంబ్లీకి పోటీ చేస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బూచేపల్లి కోరారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాలెపాటి నాగేశ్వరరావు, మార్రెళ్ల నరసమ్మ, మాలెపాటి చంద్రమౌళి, కిలారి శరత్‌బాబు, అడుసుమల్లి నర్సింహారావు, అడుసుమల్లి రాంబాబు, చెన్నంశెట్టి గురవయ్య, మార్రెళ్ల రామాంజి, చెన్నంశెట్టి వెంకటస్వామి, ఎం.రమణయ్య, సీహెచ్ ఆదెయ్య, ఎం.సింగల్, నారెబోయిన యోగేశ్వరరావు, మాదా నర్సింహారావు, కొణిదెల నర్సింహారావు, చాగలమర్రి చిన మునలయ్య, ఎడవల్లి వీరయ్య, మాదా కొండయ్య, సీహెచ్ వెంకటేశ్వర్లు, యర్రగుంట్ల ఇమ్మానుయేలు, వై.ఏసు, వై.చిన్న ఆనందరావు, ఆర్.కృపాదానం, మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య, ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాలిమూటు దేవప్రసాద్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



రథోత్సవానికి హాజరైన భక్తులు

కొనకనమిట్ల: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గొట్లగట్టులో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన రాములోరి రథోత్సవం వైభవంగా సాగింది. సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంలో సతీసమేతంగా సీతారాముల స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి గ్రామంలో ఊరేగించారు. వేదపండితులు వినుపాముల రామకృష్ణశర్మ, శేఖరశర్మల మంత్రోచ్ఛరణల మధ్య మేళతాళాలతో, భజన బృందాలతో గొట్లగట్టు పురవీధుల్లో రథాన్ని లాగుతుండగా భక్తులు విరివిగా పాల్గొని తిలకించారు. ఉభయదాతలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు పులిహోరా, మజ్జిగ పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ, చీతిరాల మాలకొండయ్య కుమారుడు వెంకటేశ్వర్లు భక్తులకు పులిహోరా అందజేశారు.